రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తోలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 55 ఎడిటర్ :మెనుగొండ సతీష్ ఆదివారం 28 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


## తెలంగాణ పెట్టుబడులకు
# గమ్యస్థానం




- ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి
- శాంతిభద్రతల విషయంలోనూ ముందున్నం
- ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్
- టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 27 : తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ– పడుతోంది. తెలంగాణలో పెట్టు–బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు–, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ– వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ –టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ– కాదు.. ఒరిజినల్ సిటీ–. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని

2లో



# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు



- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు
- వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు
- మల్లేపల్లి ఎటిసి సెంటర్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్ సెప్టెంబర్27 : కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా

2లో

## కుట్రపూరిత చర్యలతోనే
# ఎంజిబిఎస్ మునక

- వరద ప్రమాదం ఉన్నా వదలని జంటజలాశయాల నీరు
- పరివాహక ప్రజలను భయానికి గురిచేసేందుకు గేట్లు ఎత్తివేత
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్27 : సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు.

2లో



## ఓటు చోరీతోనే
# ప్రధాని అయిన మోడీ

- ఓట్ చోరీపై గ్రామాల్లో సంతకాల సేకరణ
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,సెప్టెంబర్27 : ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ

2లో

# ప్రజలను ఏమార్చిన కాంగ్రెస్ పార్టీ

- రేవంత్రెడ్డి కటింగ్ మాస్టర్ మాత్రమే
- అప్పుడురజనీకాంత్..ఇప్పుడు గజనీకాంత్
- బాకీకార్డులను విడుదల చేసిన కెటిఆర్, హరీష్ రావు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,సెప్టెంబర్27 : మార్పు మార్పు అని ప్రజలని ఏమార్చడం తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ గ్యారెంటీ–కార్డులను ప్రతి ఇంటికి పంచారని, నేడు బాకీ కార్డులను తాము అదే ఇండ్లకు పంచుతామని పేర్కొన్నారు. ఎన్నికల ముందు రజనీకాంత్ లాగా మాట్లాడి, ఎన్నికల తర్వాత గజనీకాంత్ లాగా రేవంత్ రెడ్డి మారిపోయారని ఎద్దేవా చేశారు. కెటిఆర్ తదితరులతో కలసి తెలంగాణ




2లో




## తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీ...

నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్... హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా సివి ఆనంద్

ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియామకం

# ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 27 : తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను... హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు.

2లో

## ఉధృతంగా
# ప్రవహిస్తున్న మూసీ

- పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక
- గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద
- మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన
- ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 27 : భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు– ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది.

2లో

## బలహీనవర్గాల
# నోటికాడి ముద్ద లాగవద్దు

- బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు అడ్డుకోవద్దు
- మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 27 : బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు

2లో

# బిసి రిజర్వేషన్లపై జివో - హైకోర్టులో విచారణ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,సెప్టెంబర్ 27 : బీసీ రిజర్వేషన్ జీవో పై దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శనివారం విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు

2లో









# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్‌గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. (11)రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉ ంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు.

రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

మొదటిపేజీ తరువాయి

బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ÷ాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు.

# బలహీనవర్గాలనోటికాడి ముద్ద లాగవద్దు

మొదటిపేజీ తరువాయి

శాతం రిజర్వేషన్లు బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పానికి ఎవరూ అడ్డుపడ వద్దని ఆయన కోరారు. పది శాతం ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరూ వ్యతిరేకించ లేదని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లకు ఎటు-వంటి నష్టం జరగదని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకుని రిజర్వేషన్లు అమలు చేయడానికి సబ్ కమిటీ- వేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ తర్వాత అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించి అన్ని పార్టీల మద్దతు కూడగట్టామని అన్నారు. దానిని గవర్నర్‌కు పంపించడం జరిగిందని, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఆమోదించిన బిల్లులు మూడు నెలల పాటు- పెండింగ్‌లో ఉంటే ఆ తర్వాత వాటిని చట్టాలుగా అమలు చేసుకోవడానికి వీలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమిళనాడులో అరవై శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. చట్టాలు, న్యాయాల పట్ల తమకు గౌరవం ఉందన్నారు. బిసిలకు ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

# ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

మొదటిపేజీ తరువాయి

బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు-చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీ-పీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు- చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు- చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు-చోరీ ఉందని ఆరోపించారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు-చోరీని అరికట్టాలని కోరారు. ఓటు చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని సూచించారు. బీహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

మొదటిపేజీ తరువాయి

ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇకపోతే ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు- పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్. అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు.

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి

ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, ఫౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

మొదటిపేజీ తరువాయి

నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉ న్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు.

# ప్రజలను ఏమార్చిన కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి

భవన్‌లో బాకీ కార్డులు విడుదల సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇండ్ల ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ప్రజలు నిలదీయాలని సూచించారు. జయసూర్య రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అయ్యారని హరీష్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ ప్రారంభించిన వాటికి సిఎం రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కెసిఆర్ అమలు చేసిన పథకాలకు కటింగ్ చేస్తున్నారని, అయితే రిబ్బన్ కటింగ్ లేదంటే సంక్షేమ పథకాలకు కటింగ్ అవుతుందని ఎద్దేవా చేశారు. ఎంతసేపూ అక్రమ కేసులతో ప్రభుత్వాన్ని నడపలేవని రేవంత్ కు చురకలంటించారు. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకలో ప్రజలు తిరగబడ్డరని, రేవంత్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడుతుందని హెచ్చరించారు. ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని, బాకీ కార్డుతో అప్పుడు ప్రజలు మిమ్మల్ని గల్లా పట్టుకొని అడుగుతారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రశ్నిస్తామన్నారు. తాము ప్రశ్నిస్తే తమపై కేసులు పెడుతున్నారని తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క బాండు పేపర్‌పై సంతకాలు పెట్టి ఎన్నికల హామీలు ఇచ్చారని.. కానీ ఎన్నికల హామీలపై ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ బకాయి కార్డులను ఇంటింటికీ పంచుతామని చెప్పుకొచ్చారు. బాకీ కార్డు చూపించి ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ప్రభుత్వ ఉద్యోగులు, ఆటో కార్మికులు, వ్యవసాయ కార్మికులు సైతం మోసపోయారని విమర్శించారు. ఆరు గ్యారెంటీ-లపై తెలంగాణ అసెంబ్లీలో చర్చిదామంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిపోయారని దెప్పిపొడిచారు. మార్పు మార్పు అంటూ ప్రజలను రేవంత్‌రెడ్డి ఏమార్చారని విమర్శించారు. ఎన్నికల ముందు గల్లీ గల్లీ తిరిగిన గాంధీలు.. ఇప్పుడు ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలు ప్రశ్నిస్తారని గాంధీలు హైదరాబాద్‌కు రాకుండా ముఖం చాటేశారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

### బంగారు భవిష్యత్ పేరుతో

# మాయమంత్రమై ముంచిన భవితశ్రీ చిట్స్ సంస్థ...

**- రాజకీయ సంబంధాలతో నడిచిన మోసపూరిత సామ్రాజ్యం...?**
**- భవితశ్రీ చిట్స్ కుంభకోణం: వరంగల్ మాజీ మేయర్ అరెస్ట్...**
**- హన్మకొండ పోలీసుల దర్యాప్తు ముమ్మరం పరారీలో మేనేజింగ్ డైరెక్టర్, మరికొందరు**




గోదావరిఖని (ఆకాంక్ష) : "భవితశ్రీ చిట్స్‌తో శ్రీకారం బంగారు భవిష్యత్తు సాకారం" అంటూ ఎన్నో వాగ్దానాలు చేస్తూ లక్షలాదిమందిని ఆకర్షించిన సంస్థ మోసాల తీరుతెన్నులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మామూలు చిట్ ఫండ్ వ్యాపారంలా కాకుండా, ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు, బహుమతులు, ప్రత్యేక పథకాలు పేరుతో ఈ సంస్థ సామాన్యులను ఎరలోకి దింపింది. కానీ చివరికి వారికి అందింది నమ్మక ద్రోహం, ఆర్థిక నష్టం, కడగండ్లే.అయితే మొదట్లో భవితశ్రీ చిట్స్, వరంగల్, హన్మకొండ, కాజీపేటలతో పాటు తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో బ్రాంచులు ఏర్పాటు చేసింది. ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులను ఆహ్వానించి విశేషంగా కార్యక్రమాలు నిర్వహించింది. "సంస్థ వెనుక బలమైన ఆర్థిక శక్తి ఉందని, ప్రభుత్వ, రాజకీయ అనుబంధం కలిగిన మేనేజ్‌మెంట్ నడుపుతున్నదని" నమ్మకం కలిగించి ప్రజలను మరింతగా ఆకర్షించింది.వీధి, బజారు స్థాయిలో పనిచేసే చిన్నచిన్న చిట్ సంస్థలతో పోలిస్తే, ఈ సంస్థ ఆధునిక భవనాలు, ఏసీ ఆఫీసులు, ఆకర్షణీయ పోస్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలతో విశ్వసనీయతను కలిగించింది. దీంతో పేదలు, మధ్యతరగతి, చిన్న వ్యాపారులు ఎవరూ మినహాయింపులేకుండా సభ్యులుగా చేరారు. ఇదే ఆసరాగా చేసుకున్న భవిత శ్రీ చిట్ ఫండ్ సంస్థ ఇలా మోసాలకు పాల్పడింది...చిట్ డిపాజిట్లు సేకరించి వాటిని తిరిగి సభ్యులకు తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఉన్నా, సంస్థ యాజమాన్యం ఆ డబ్బులను వ్యక్తిగత వ్యాపారాలకే మళ్లించింది. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇతర ప్రైవేట్ వ్యాపారాలలో పెట్టుబడుల పేరుతో డబ్బు దారి మళ్లించారు. ప్రారంభంలో కొంతమందికి సమయానికి చెల్లింపులు జరిపి నమ్మకం కలిగించారు. కానీ క్రమంగా కొత్తగా వచ్చే డిపాజిట్లను పాతవారికి చెల్లించడమే పని అయి పోయింది. చివరకు డబ్బు కొరత తలెత్తడంతో చెల్లింపులు ఆగిపోయాయి. దీనిపై హన్మకొండ పోలీస్ స్టేషన్ ముందు వందలాది మంది బాధితులు గుమికూడి తమ వేదనను వెల్లగక్కారు. "జీవిత సర్వస్వం పెట్టాం%ొా% భవిష్యత్తు బాగుంటుందని నమ్మాం%ొా% ఇప్పుడు పాడు అయిపోయింది" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. పదేళ్ల పాటు కష్టపడి సంపాదించిన పొదుపు మొత్తాన్ని కోల్పోయిన వృద్ధులు, పిల్లల చదువుల కోసం పెట్టుబడి పెట్టిన తల్లిదండ్రులు తీవ్ర నిరాశలో మునిగారు.దీంతో ఈ కేసులో సంస్థ ఛైర్మన్, వరంగల్ మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు %ూా%1 నిందితుడిగా ఉన్నాడు. ఆయనను హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. మిగతా మేనేజింగ్ డైరెక్టర్ తాటిపల్లి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగరాజు, క్లర్క్ సుషాంత్‌లు పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి.ఎఫ్ఐఆర్ నంబర్ 483/2024 కింద %ఖ్రజ 420 తీ/ష% 34, అలాగే తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ 1999 ప్రకారం కేసులు నమోదు చేశారు.ఒక ఒక రూపాయి కూడబెట్టి భవిష్యత్తు బాగుండాలని ఆశించాం. కానీ అది మోసపూరిత మృగజాలం అని తెలియలేదు" అని బాధితులు ఆవేదన చెందుతున్నారు. భవితశ్రీ చిట్స్ మోసం, సామాన్యుల విశ్వాసాన్ని మాత్రమే కాదు%ొా% చిట్ సంస్థలపై నమ్మకాన్ని కూడా పాతాళానికి నెట్టేసింది.

**రాజకీయ సంబంధాలు.. కాపాడతాయా?**

గుండా ప్రకాష్ రావు మాజీ మేయర్ కావడంతో, ఆయనకు ఉన్న రాజకీయ అనుబంధాలు కేసు దర్యాప్తులో ఎలాంటి మలుపులు తిప్పుతాయన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ప్రజల్లో అయితే "అధికార, రాజకీయ ప్రభావంతో ఇంతవరకు ఈ మోసాలు నడిచాయి. అయితే గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎవరైనా చిట్టి వేసిన బాధితులు డబ్బులు ఇవ్వమని నిలదీస్తే పలు జిల్లాల్లో వారిపై రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ కేసులు బనాయించినట్లు తెలుస్తుంది.ఇప్పుడు నిజంగా కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది చూడాలి" అన్న చర్చ మొదలైంది.

**ప్రభుత్వం హామీ...**

బాధితులు న్యాయం పొందేలా, వారి డిపాజిట్లు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు హామీ ఇస్తున్నారు. ఇప్పటికే ఈ కేసును ఎకానమిక్ ఆఫెన్సెస్ వింగ్ (%జూాఔ%) కు అప్పగించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆస్తులను సీజ్ చేసి, డిపాజిటర్లకు రీఫండ్ చేసే అవకాశాలు కూడా పరిశీలనలో ఉన్నాయని సమాచారం.ఈ కేసులో %ూా%1 నిందితునిగా ఉన్న గుండా ప్రకాష్ రావును హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేయగా మేనేజింగ్ డైరక్టర్ తాటిపల్లి శ్రీనివాస్ తో పాటు మిగతా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎంపీడీవో కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్



మంచిర్యాల, సెప్టెంబర్ 27 (ఆకాంక్ష) : మంచిర్యాల జిల్లా కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారుల వలలో చిక్కాడు. శనివారం ఉదయం ఆదిలాబాద్ అవినీతి నిరోధక శాఖ అధికారులు అకస్మాత్తుగా దాడి చేసి టీఏ బానోత్ దుర్గాప్రసాద్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.వివరాల ప్రకారం... కన్నెపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఒక లబ్ధిదారుడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద పశువుల కొట్టం నిర్మించుకున్నాడు. అయితే, సంబంధిత పనికి సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉండటంతో బాధితుడు టీఏ దుర్గాప్రసాద్‌ను సంప్రదించాడు. ఈ క్రమంలో టీఏ రూ.10 వేల లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది.శనివారం నిర్ణీత మొత్తాన్ని స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం టీఏను కరీంనగర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం.మండల పరిధిలో అధికారుల లంచాల వలలు బయటపడటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణాభివృద్ధి పథకాల పేరుతో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయడం తీవ్ర విమర్శలకు గురవుతోంది.



## వైభవంగా మెదక్ జిల్లాలో ఏడుపాయల భవానీమాత శరన్నవరాత్రి ఉత్సవాలు

మెదక్ (ఆకాంక్ష) : మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గా భవానీమాత సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఐదో రోజు శుక్రవారం స్కందమాత (మహాలక్ష్మి దేవి) రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా వేద పండితులు రాజగోపురంతో పాటు గోకుల్ షెడ్‌లో అమ్మవారిని మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రాకపోకల కోసం పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో విస్తృతమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు..ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు దసరా మహోత్సవం వరకు మరింత వైభవంగా కొనసాగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.



## మంథనిలో నేషనల్ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం

మంథని (ఆకాంక్ష) : మంథనిలో శనివారం మహాలక్ష్మి ఆలయంలో డిస్టింగ్విష్ట్ హెూమియోపతి సైంటిస్ట్ గా 2025లో నేషనల్ అవార్డు పొందిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఆయన జె ఎస్ పి ఎస్ జిహెచ్ఎంసి కళాశాలలో ఆయన ప్రిన్సిపాల్ గా సేవలందించి పదవీ విరమణ పొందారు. తన వృత్తిలో అయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన ఉన్నతమైన సేవలను అందించారని, అలాగే ఆయన ఎన్నో అవార్డులు పొందారని మంథని ప్రముఖులు మనకంటి చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది లోకే రాధా కిషన్ రావు, కాలేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహన్ శర్మ, లోకే మనోహర్ రావు, టక్కేగారి రాధాకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

పాపన్నపేట(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన మంగలి భాగయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ తక్షణమే స్పందించి అంత్యక్రియల నిమిత్తము ఐదు వేల రూపాయలను మృతుడి కుమారుడు మంగళ సంతోష్ కి అందజేశారు. మంగళ బాగయ్య అందరితో కలుపుకొలుగా ఉండే మంచి వ్యక్తి ఈరోజు మన మధ్య లేరు అనేది ఎంతో బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దండోల్ల సామెల్ మంగలి భూమయ్య మెతుకు మల్లేష్ మేదర్ యాదగిరి సింధు సుదర్శన్ దుర్గయ్య,భూపాల్ ,సాలె మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టిగా ఉండండి- సమస్యలపై పోరాడండి

### -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైద్రాబాద్(ఆకాంక్ష) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సానెం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణగౌడ్ గడ్డం తదితరులు శనివారం ఎల్బీనగర్ లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కమిటీలలో కొత్తగా ఎన్నికైన సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి, ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యతను, పనిలో పట్టుదలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కర్తవ్యాలను నెరవేర్చి సంఘం ప్రతిష్టలను పెంచాలని ఆయన కోరారు. జిల్లా కమిటీలో ఎన్నికైన ఎల్బీ నగర్ నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం. అశోక్, ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సలహాదారు ఎస్. కిరణ్, గిలకత్తుల శ్రీనివాస్ గౌడ్, యాకన్న లు పాల్గొన్నారు..



## మంథనిలో దివ్యంగురాలికి నిత్యవసర వస్తువుల పంపిణీ

మంథని (ఆకాంక్ష) : మంథని పట్టణంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర మరియు రాష్ట్ర ఆదేశాల మేరకు 'సేవా పక్వాడ' కార్యక్రమంను చేపట్టారు. మంథని పట్టణ బిజెపి అధ్యక్షుడు సబ్బాని సంతోష్, కార్యకర్తల ఆధ్వర్యంలో చేశారు. దీనిలో భాగంగా దివ్యాంగురాలికి నిత్యవసర వస్తువుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి లక్ష్మణ్, సీనియర్ నాయకులు బూడిద తిరుపతి పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పట్టణ కార్యదర్శి శ్రీధర్ ,శంకర్, సంతోష్ పాల్గొన్నారు.



## వారసంతా పూల సంత అయ్యేను చూడు


ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి లో శనివారం రోజు వారసంత యాదవిధిగా కొనసాగుతుంది. కానీ శనివారం రోజు మాత్రం సోమవారం జరగబోయే సద్దుల బతుకమ్మ పూల కోసం ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారసంతలో ఎక్కువగా కూరగాయల స్థానాలలో పూల వనం గుత్తులు గుత్తులుగా గునుగు,సీత జేడ,చామంతి,బంతి పూలు తీరొక్క పూలతో వారసంత సందడిగా మారినా వనం చూపారులను ఆకట్టుకుంది..

ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి

# మదర్ డెయిరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

### - కేవలం 9 ఓట్లు మాత్రమే పరిమితమైన కాంగ్రెస్ అభ్యర్థి

### - బీఆర్ఎస్ అభ్యర్థుల ఘన విజయం - కాంగ్రెస్ అభ్యర్థి దారుణ పరాభవం



నల్లగొండ,సెప్టెంబర్ 27 (ఆకాంక్ష) : ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో తీవ్ర నిరాశను చవిచూసింది. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుంచాల ప్రవీణ్ రెడ్డి కేవలం 9 ఓట్లు మాత్రమే పొందగా, బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించారు.బీఆర్ఎస్ అభ్యర్థి రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి 154 ఓట్లు, సందిల భాస్కర్ 240 ఓట్లు, కర్నాటి జయశ్రీ 172 ఓట్లు సాధించి విజయ కేతనం ఎగురవేశారు.ఫలితాలు వెలువడిన వెంటనే బీఆర్ఎస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. పార్టీ కార్యకర్తలు డప్పులు మోగిస్తూ బాణాసంచా పేల్చారు. మరోవైపు కాంగ్రెస్ శిబిరంలో మౌనం నెలకొంది. అభ్యర్థి పరాజయంతో కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ విశ్లేషకులు ఈ ఫలితాలను గమనించి, స్థానిక స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ బలపడి, కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనమైందని అభిప్రాయపడ్డారు. ఈ ఫలితాలు భవిష్యత్ స్థానిక సంస్థల ఎన్నికలు, శాసనసభ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నదని అంచనా వేశారు.మొత్తం మీద ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆధిపత్యం మరోసారి స్పష్టమైంది.

# అక్రమ వెంచరు పై కలెక్టరుకు ఫిర్యాదు



మంథని (ఆకాంక్ష) : మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్ పల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న నూతన అక్రమ ప్లాటింగ్ వెంచర్ నిర్మాణం పై మంథని పట్టణానికి చెందిన నాయిని సంతోష్ జిల్లా కలెక్టర్ కు శనివారం ఫిర్యాదు చేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో గల కూచిరాజుపల్లి గ్రామ శివారులోని 27 సర్వే నంబరు గల ప్రభుత్వ భూమి, గ్రామంలోని నిరుపేద దళితులకు చెందిన ఆబాధి భూమిని కొందరు వ్యక్తులు వారి పేరు మీద అక్రమ పట్టాలు చేయించుకొని ప్లాటింగ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపించారు.వెంచర్ కి సంబంధించిన సదరు పూర్తి సర్వే నెంబర్లు అన్ని సేతు వారు రికార్డులలో, కాసరా రికార్డులలో ఆబాది భూమిగా, అలాగే ప్రభుత్వ భూమిగా రేవెన్యు రికార్డులలో ఉన్నదని నాయిని సంతోష్ పేర్కొన్నారు.ఈ ప్లాటింగ్ తడల వాగు బఫర్ జోన్లలో నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. పూర్తిగా ఈ ప్లాటింగ్ వెంచర్ కి 27 సర్వే నెంబర్ గల భూమిలో కొంతమంది దళితులకు ఆ భూమి ఉన్నట్టుగా సేతివారు రికార్డులో స్పష్టంగా ఉందని ప్లాటింగ్ వెంచర్లో ఆబాది భూమి కూడా 6 ఎకరాలు ఉన్నట్టుగా కాసరా రికార్డు చెబుతుందని తెలియజేశారు.

అక్రమధారులు కొందరు కబ్జా చేసుకుని ఈ ప్లాటింగ్ వెంచర్ను నిర్మాణం చేయడం జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వెంచర్ల నిర్మాణ పనులు నిలిపివేసి తిరిగి సర్వే నిర్వహించాలని, అక్రమ ప్లాటింగ్ వెంచర్ పై అనుమతులు రద్దు చేయాలని, ప్లాటింగ్ వెంచర్ కు సంబంధించిన సర్వే నెంబర్లు అన్నింటిని కూడా ప్రతి రికార్డులలో పరిశీలించి, విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని, వెంచర్ నిర్మాణం చేసిన నిర్వాహకులపై కూడా తగు చర్యలు చేపడుతూ ప్లాటింగ్ వెంచర్ పై పూర్తిగా దర్యాప్తు చేపడుతూ, తగు న్యాయం చేకూర్చగలరని కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు లో పేర్కొన్నారు. వీటికి సంబంధించిన పూర్తి ఆధారాల జిరాక్సులు జత పరిచినట్లు నాయిని సంతోష్ పేర్కొన్నారు.

# ఎఆర్‌సిబి రైతు చికెన్ బజార్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ మార్నేని

### - శ్రీ సాయి ఆటో మొబైల్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ మార్నేని



వరంగల్ జిల్లా/వర్ధన్నపేట సెప్టెంబర్ 27 (ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అన్వర్ పాషా నూతనంగా ఏర్పాటు చేసిన ఎఆర్‌సిబి రైతు చికెన్ బజార్ షావ్ ని ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కె.ఆర్ నాగరాజు గారు మరియు టెస్కాబ్ చైర్మన్ శ్రీ మార్నేనీ రవీందర్ రావు.ఈ సందర్భంగా యాజమాన్యానికి ఎమ్మెల్యే నాగరాజు గారు, చైర్మన్ రవీందర్ రావు గారు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపార అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొండేటి బాలకృష్ణ గారి శ్రీ సాయి ఆటో మొబైల్స్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు, చైర్మన్ రవీందర్ రావు.

# మంజీరా నదిలో తగ్గని వరద ఉధృతి

### - ఎల్లాపూర్ బిడ్జి రాకపోకలు బంద్





మెదక్ (ఆకాంక్ష) : మంజీరా నదిలో వరద ఉధృతి కొనసాగుతోంది. సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు భారీగా నీటిని విడుదల చేయడంతో నది కరకట్టలు దాటేలా ప్రవహిస్తోంది. ఘనపూర్ ఆనకట్టపై నుంచి నింజాంసాగర్ వైపు 88వేల పైచిలుకు క్యూసెక్కుల వరద పరుగులు తీయడంతో పరిసర గ్రామాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వరద ఉధృతి కారణంగా ప్రసిద్ధ ఏడుపాయల అమ్మవారి ఆలయాన్ని అధికారులు మూసివేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో, భక్తుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఉత్సవ విగ్రహాన్ని ఆలయ రాజగోపురంలో ఉంచి, అక్కడే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అధికారుల సమాచారం మేరకు ప్రాజెక్టుల వద్ద నీటి మట్టాలు పెరగడం వల్ల ఇంకా మరికొన్ని రోజులు వరద ఉధృతి కొనసాగే అవకాశం ఉంది. పక్క గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక ప్రాంతాలకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు.మంజీరా నదిలో ఉధృతంగా సాగుతున్న వరదతో పంట పొలాలు, తక్కువ భూములు మునిగిపోతున్నాయి. రహదారి రవాణా కొంతమేర దెబ్బతింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

# సిరిసిల్లలో కలెక్టర్ బదిలీ

### - టీ స్టాల్ యజమాని సంబరాలు.. జిల్లాలో హాట్ టాపిక్








సిరిసిల్ల సెప్టెంబర్ 27(ఆకాంక్ష) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ బదిలీ ఒక టీ స్టాల్ యజమాని జీవితంలో సంబరాలకు కారణం అయింది. ఈ సంఘటన జిల్లా రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.బతుకమ్మ ఘాట్ వద్ద బత్తుల శ్రీనివాస్ అనే వ్యక్తి కేటీఆర్ పేరుతో టీ స్టాల్ నిర్వహిస్తూ వచ్చాడు. ఆ స్టాల్ ప్రత్యేకత ఏమిటంటేదుకాణం సైన్ బోర్డుపై మంత్రి కేటీఆర్ ఫొటోను ఉంచి, ఆ పేరుతో ప్రజలను ఆకర్షించడం. ఈ స్టాల్ స్థానికంగా "కేటీఆర్ టీ స్టాల్" అని పిలుస్తారు. ఇటీవల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పట్టణ పర్యటనలో ఆ స్టాల్‌పై దృష్టి పెట్టినట్లు సమాచారం. అనంతరం మునిసిపల్ అధికారులు స్టాల్‌ను మూసివేయగా, కొద్ది రోజులకే కూల్చివేశారు. అయితే ఈ చర్య వెనుక కలెక్టర్ ఆదేశాలే ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా చిన్న వ్యాపారి అయిన శ్రీనివాస్ ఆర్థికంగా నష్టపోయాడు.ఈ పరిణామాల తర్వాత, నేడు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బదిలీ వార్త జిల్లాలో వెల్లువెత్తింది. ఈ క్రమంలో టీ స్టాల్ యజమాని బత్తుల శ్రీనివాస్ తన అసంతృప్తిని ఆనందంగా మార్చుకుంటూ టపాసులు కాల్చి సంబరాలు జరపడం అందరి దృష్టిని ఆకర్షించింది.స్థానికులు దీనిపై రెండు కోణాల్లో మాట్లాడుతున్నారు. కొందరు కలెక్టర్ ఆదేశాలతో చిన్న వ్యాపారిపై అన్యాయం జరిగింది. కూల్చివేత అవసరమైతే కూడా ప్రత్యామ్నాయం చూపించాలి. ఒక కుటుంబం జీవనోపాధి కోల్పోయిందని విమర్శిస్తున్నారు.ఈ సంఘటన సిరిసిల్ల పట్టణంలో పెద్ద చర్చకు దారితీసింది. సాధారణంగా కలెక్టర్ బదిలీ ఒక పరిపాలనా ప్రక్రియగా ఉండగా, ఒక టీ స్టాల్ యజమాని ఆనందోత్సవంగా జరుపుకోవడం అరుదైన సంఘటనగా నిలిచింది.ఇక రాజకీయంగా కూడా ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఒక వైపు కేటీఆర్ మీద ఉన్న అభిమానంతో వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తి అన్యాయం జరిగిందని సానుభూతి వ్యక్తమవుతుంది. కలెక్టర్ బదిలీ కారణంగా సిరిసిల్లలో ఒక టీ స్టాల్ యజమాని చేసిన టపాసుల సంబరాలు జిల్లా వాసుల చర్చకు కేంద్ర బిందువుగా మారాయి.

# బాసర సరస్వతి సన్నిధిలో అలరించిన కవి సమ్మేళనం





బాసర సెప్టెంబర్.27(ఆకాంక్ష) : శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర సరస్వతి దేవాలయం సమీపములో గల కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు మరియు గణపతి, రుద్ర ,సరస్వతి ,హోమములు , సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ శారద నృత్యాలయ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యాచార్యులు డి కావేరి వారి శిష్య బృందం చే నృత్య కళార్చన మరియు శివాంశ సంభూతులు శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి జీవిత శైలి అనే అంశం పై కవి సమ్మేళనం కార్యక్రమము జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాధ శర్మ సంధ్య దంపతుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.సంస్కృతాంధ్ర పండితులు, గ్రంథకర్త, మున్నాలాల్ సంస్కృత కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ శివ నిర్మల నీలకంఠ శాస్త్రి, శ్రీ డాక్టర్ కోవెల శ్రీనివాసాచార్య విశ్రాంత ప్రధానాచార్యులు కవి మరియు విమర్శకులు , తొగళ్ళ సురేష్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ముప్కాల్ మరియు ప్రముఖ కవి ,వాంగే సంధ్యారాణి తెలుగు పండితులు మరియు ప్రముఖకవయిత్రి , తిరుమల శ్రీనివాసా ఆర్య సాహిత్య రత్న అవార్డు గ్రహీత మరియు వైదిక సిద్ధాంత జ్ఞాతకులు , నిర్మల రామనాథ శర్మ కాశీ వాసుల నిర్మల శివానంద ఆశ్రమ సంచాలకులు, జ్యోతిర్ భూషణ బిరుదాంకితులు, సంస్కృతాంధ్ర పండితులు,కిరణ్మయి అక్షర్యాన్ అదిలాబాద్ జిల్లా ప్రతినిధి , హరిప్రియ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు కవయిత్రి , నిర్మల బ్రహ్మానంద శర్మమొదలగు సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసినారు. నిర్వాహకులు మరియు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాధశర్మ కవి సమ్మేళనం లో పాల్గొన్న సాహితీవేత్తలకు అమ్మవారి శేష వస్త్రం శాలువతో ,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించినారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

## - మరోపక్క పోత్కపల్లి నుండి గుంపుల డబల్ రోడ్డుతో ప్రయాణికులు ఇబ్బంది





ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేయడం జరిగింది. పొత్కపల్లి రైల్వే గేట్ నుంచి రూపు నారాయణపేట వరకు 5.25 కోట్లతో బీటీ రోడ్డు,మానేరు వాగు నుంచి 40 లక్షలతో తాగునీరు, నూతన మహిళా సంఘ భవనం ప్రారంభోత్సవం, సిసి రోడ్లు, డ్రైనేజీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

**అసంపూర్తిగా పూర్తయిన డబల్ రోడ్ మరియు నిర్వహణ లోపాలు**

అకాల వర్షాలు కురుస్తున్న సమయంలో రాత్రి పగలు తేడా లేకుండా అత్యవసర సమయాలలో పోత్కాపల్లి నుండి గుంపులకు వెళ్లే రూట్ ఎలా ఉంది అంటే ఎవరిని అడిగినా కూడా ఆక్సిక్సలెటర్ మీద కాలు పెడితే ఐదు నిమిషాల్లో వెళ్ళచ్చు అంటారు. అది నమ్మి వెళ్లారు అనుకో ప్రాణాల మీదికి తెచ్చుకున్నట్టే ఎందుకంటే పోత్కపల్లి పోలీస్ స్టేషన్ నుండి సెకండ్ గేట్ వరకు మరియు శానగొండ దాటినా తరువాత ఒర్రె ప్రధాన కాలువ పై మరమ్మత్తులు పూర్తి కాకపోవడంతో ఎక్కడ చూసిన పెద్ద పెద్ద గుంతలతో నిండా నీరు నిల్వ ఉండి లోతు తెలియక వచ్చి ప్రయాణికులు ఎటు వైపు వెళ్ళాలో తెలియని పరిస్థితి నెలకొంటుంది అని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన శంకుస్థాపనలు చేయడంతో పాటుగా ఇదివరకు నిర్మించిన దానిని పూర్తిగా నిర్మించాలని ప్రయాణికులు అంటున్నారు.

# సంగెం మండల కేంద్రంలో కీ.శే. ఆచార్యా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

## - తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి. కందగట్ల నరహరి





సంగెం మండలం, సెప్టెంబర్ 27,(ఆకాంక్ష న్యూస్): సంగెం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ప్రముఖ స్వతంత్ర సమరయోధులు తెలంగాణ గాంధీ కీ''శేషు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల పువ్వులు వేసి ఘనంగా జయంతి వేడుకలు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించటము జరిగింది, ఈ సందర్భంగా తెలంగాణరాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తోలితరం ఉద్యమకారుడు, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీపడకుండా పోరాటయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అదిలాబాద్ జిల్లా వాంకాడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27వ తారీకు జన్మించాడు'అని అన్నాడు 'అతనుహైదరాబాదు నడి ఒడ్డున జలదృశ్యంలోని తన సొంత భూమిని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనె ఆశయంగా పోరాటంలో ప్రజలందరి నిలువ నీడ కోసం తృణప్రాయంగా ఇచ్చిన తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు, మూడు తరాల ఉద్యమ నాయకుడు ,తెలంగాణే శ్వసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి ,90 ఏళ్ళు వయసులో జంతర్ మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ''అని అన్నారు, మనందరం పోరాడిన తర్వాత ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మనమిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం పద్మశాలి సంఘం అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ, సంగెం ఎక్స్ ఎంపిటిసి మెట్టుపల్లి మల్లయ్య'మాజీ సర్పంచులు గుండేటి ఎల్లయ్య'గుండేటి బాబు ఆగపాటి రాజు'మునుకుంట్ల మోహన్ 'పులి సాంబయ్య'గవిచర్ల అధ్యక్షులు అనుమాండ్ల రమేష్ ' కొంతం వేణు ''నార్లవాయి పద్మశాలి సంఘం అధ్యక్షులు బూర ప్రకాష్'కుంట పెల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిందం వీరస్వామి 'ఆశాల పెల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంతం దశరథం'ఉపాధ్యక్షులు ఇప్ప కాయల రమేష్ బాబు'ప్రధాన కార్యదర్శి ఇప్ప కాయలమనోహర్ ,కమిటీసభ్యులు బిట్ల రామకృష్ణ'కందకట్ల వెంకటేశ్వర్లు కందకట్ల సంపత్ ,ఇప్ప కాయల విజయ్ ప్రకాష్అవధూత వెంకటేశ్వర్లుపేరాల లక్ష్మీ నరసయ్య ,బిట్ల లక్ష్మణ్ బిట్ల శ్రీనుబిట్ల వేణు నల్ల రాజు , పులిపాటి లింగమూర్తి మధు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన ఉద్యమ స్ఫూర్తి కొండ లక్ష్మణ్ బాపూజీ

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, సెప్టెంబర్ 27 : నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారని, స్వాతంత్రోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు.

# ములుగు జిల్లా కలెక్టర్ గారికి ఇంచెంచెర్వుపల్లి రైతులు అభినందనలు





ములుగు జిల్లా /వెంకటాపురం మండలం , సెప్టెంబర్ 27(ఆకాంక్ష న్యూస్): ఈ రోజు (27/09/2025) ఇచ్చిన మాట ప్రకారం మా గ్రామంలో యూరియా పంపకం చేసిన సందర్భంగా రైతుల యూరియా గోస తీర్చినందుకు మండల వ్యవ సాయాధికారి ,సొసైటీ అధ్యక్షుల కు కృతజ్ఞతలు. ములుగుజిల్లా,వెంకటాపురం మండలం, ఇంచెంచెర్వుపల్లి గ్రామ రైతులు నర్సాపూర్ సొసైటీకి వెళ్లి యూరియా బస్తాల కోసం తెల్లవారుజామున మూడు గంటలకు లేచి ప్రమాదలకు గురై ,క్యూ లైన్ కట్టి వచ్చిన రైతులకు కనీసం బస్తాలు కూడా అందకపోవడంతో గ్రామస్తులు కలెక్టర్ గారికి, మండల వ్యవసాయ అధికారికి, సొసైటీ చైర్మన్ గారికి యూరియా బస్తాలు మా ఇంచెంచెర్వుపల్లి గ్రామంలోనే ఇవ్వాలని వివిధ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అడగడం జరిగింది. దానికి అధికారులు స్పందించి ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో ఈ రోజు 222 యూరియా బస్తాలు సొసైటీ అధికారులు, పోలీస్ వారి సమక్షంలో ప్రతి ఇంటికి ఒక్క యూరియా బస్తాలు ఇవ్వడం జరిగింది.గ్రామంలోని రైతులందరు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. గ్రామరైతుల యూరియా సమస్యను సోషల్ మీడియా ద్వారా మరియు వార్త పత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ కామా అశోక్ గారిని గ్రామస్తులందరూ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులందరు మరియు విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ కామ అశోక్ గారు, జిల్లా అధికారులకు, మండల వ్యవసాయ అధికారిని శైలజ గారికి, నర్సపూర్ సొసైటీ చైర్మన్ మాడుగుల రమేష్ గారికి, డైరెక్టర్ అర్కవత్ నరసింహ గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది దసరా ఉత్సవం



జనగాం జిల్లా:- లింగాల గణపురం మండలం.సెప్టెంబర్ 27 (ఆకాంక్ష న్యూస్) : లింగాల గణపురం మండల కేంద్రంలోని కురుమ భవన్లో నిర్వహించడం జరిగింది దుర్గామాత పటానికి పూలమాలవేసి ఆయుధ పూజ చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆర్ ఎస్ ఎస్ జిల్లా సహకార్యవాహ దొంతుల శేఖర్ పాల్గొని మాట్లాడుతూ. వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా సంఘము పనిచేస్తుంది శారీరకంగా మానసికంగా దృఢత్వం .జాతీయ భావము .సమర్పణ భావము. దేశభక్తి గల వ్యక్తులను నిర్మాణం చేయడం సంఘ శాఖల ద్వారా 100 సంవత్సరాలుగా చేస్తుంది. వెయ్యి సంవత్సరాల విదేశీ పాలన ద్వారా బానిస భావజాలంతో మన యొక్క అస్తిత్వమే మర్చిపోయిన సమాజాన్ని. హిందువునని చెప్పుకోవడానికే అవమానకరంగా భావించే స్థితి నుండి నేడు నేను హిందువును అని గర్వంగా చెప్పుకునే స్థాయికి రావడం సంఘం నిరంతరం పనిచేయడం వలన జరిగింది.మన అస్తిత్వాన్ని మన యొక్క పరంపరను తెలియజేస్తూ బలమైన సమాజంగా తయారు చేస్తూ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకువెళ్లడానికి సంఘం నిరంతరం పనిచేస్తుంది దీనికోసం ఎంతోమంది వారి జీవితాన్ని త్యాగం చేశారు. సంఘ శాఖలో నిర్మాణమైన అనేకమంది స్వయం సేవకులు. సేవారంగంలో. విద్యారంగంలో. కార్మిక కర్షక రంగాలలో. దేశ నిర్మాణం కోసం నిరంతరం పనిచేస్తున్నారు. సంఘ వంద సంవత్సరాల సందర్భంగా పంచ పరివర్తన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రజల్లో చైతన్యం తేవాలని. ప్రకృతితో మమేకమై జీవించి పర్యావరణాన్ని రక్షించాలి. మనదైన విలువలతో కూడిన కుటుంబ వ్యవస్థను జీవన విలువల తెలియజేయడం. సామాజిక సమరసతను. స్వదేశీ భావజాలాన్ని. పౌర విధులు అందరూ పాటించే విధంగా చైతన్యవంతమైన సమాజాన్ని తయారు చేయడం కోసం ప్రతి ఇంటికి వెళ్లి కలిసే కార్యక్రమాన్ని చేయబోతుంది ఈ కార్యక్రమంలో సంఘ కార్యకర్తలు గుగ్గిళ్ళ మహేష్. చంద్రశేఖర్ జి. ఎర్ర గోకుల మధు చౌదరపల్లి సతీష్ దూసర విజయ్ కుమార్ ఏదునూరి నాగరాజు జుట్టు యాకయ్య వడగ హరీష్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతి పితగా ప్రకటించాలి

## - తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

## - బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్



జనగామ జిల్లా పాలకుర్తి సెప్టెంబర్, 27 (ఆకాంక్ష న్యూస్) : భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొన్న మూడు తరాల ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించడం ద్వారా ఆయనకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులుహొఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాహొ తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ రమేష్,జనగామ జిల్లా పోపా సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య,తో కలిసి సుధాకర్ పాల్గొని మాట్లాడారు . తొలిదశ,మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. నేటి హుస్సేన్ సాగర్ ఒడ్డున ఆయన జలదృశ్యం పేరుతో నివాసం ఏర్పాటు చేసుకుని ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేదికగా మార్చారని, జలదృశ్యంలోనే తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరిట హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఆ మహనీయుని పేరిట బీసీ సంక్షేమ భవనం, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు .అతి సామాన్య కుటుంబం నుండి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వం బాపూజీది అని కొనియాడారు. సహకార వ్యవస్థ బలోపేతం చేసి వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీహొ అని అన్నారు.బాపూజీహొ ఘనత ను భావితరాలకుహొ తెలిసేలా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ప్రధానకార్యదర్శి చిదురాల మార్కండేయ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిలుకమారి వరప్రసాద్, పాల్గొన్నారు.

# లొంగిపోయిన ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ముగ్గురు పార్టీ సభ్యులకు రివార్డు అందజేత








ములుగు జిల్లా ఎస్పీ కార్యాలయం,సెప్టెంబర్ 27(ఆకాంక్ష న్యూస్): తేది 07.05.2025 మరియు 31.05.2025 న నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకిచెందిన ముగ్గురు సభ్యులు గౌరవనీయులైన ములుగు జిల్లా ఎస్.పి. డా. శబరీష్.పి, ఐపిఎస్ గారి ఎదుట లొంగిపోయారు. ఈ విధంగా లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టు సభ్యులకి తెలంగాణ సరెండర్ పాలసీలో భాగంగా తక్షణ సహాయంగా ప్రభుత్వం నుండి ప్రతి ఒక్కరికీ రూ.25,000/- చొప్పున వారి నగదు రివార్డు గౌరవ ములుగు జిల్లా ఎస్.పి. గారు వారికి అందజేశారు. అదేవిదంగా వారి పై మిగిలిన రివార్డు మొత్తం ప్రభుత్వం నుండి మంజూరు కాగా, వారి వారి క్యాడర్ ఆదారంగా మడవి మంగ్లీ ఏ మాసేకి 3,75,000/- రూపాయలు మరియు పార్టీ సభ్యులైన మడకం కమలేష్ మరియు మడకం భీమే లకి ఒక్కొక్కరికి 75,000/- రూపాయలను చెక్ రూపంలో ఈ రోజు అనగా 27.09.2025 రోజున గౌరవ ములుగు జిల్లా ఎస్పి గారు వారికి అందజేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత దేశంలోనే అత్యుత్తమ సరెండర్ పాలసీని అమలు చేస్తుంది. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు డిడీ, వైద్య చికిత్స, పునరావాస సహాయం అందుతోంది. వారు సమాజంలో తిరిగి స్థిరపడేందుకు అన్ని విధాల మద్దతు ప్రభుత్వం అందిస్తుంది. మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతుల్లో మరియు మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు, ములుగు పోలీస్ విజ్ఞప్తి: అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బయటకు వచ్చి, జీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయడంతో పాటు సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్ని ములుగు పోలీస్ కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్.పి (ఇన్చార్జి ఓ ఎస్ డి) రవీందర్, ఆర్ ఐ తిరుపతి పాల్గొన్నారు.

# 6వ రోజుకు చేరుకున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు









వరంగల్ భద్రకాళి ఆలయం,సెప్టెంబర్ 27(ఆకాంక్ష న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం? 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్ధకులు అమ్మవారిని భువనేశ్వరీ మాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భువనేశ్వరీమాత గా అలంకరించి పూజారాధనలు జరిపారు. రాత్రి శబ్దన్య తిథి లక్షణే అని శాస్త్రం కాబట్టి ఈ సారి నవరాత్రులు 10 రోజులు వచ్చాయి. అమ్మవారిని ఐదవ రోజు లలితా మహాత్రిపుర సుందరిగా అలంకరించారు. తరువాత ఆరవ రోజు భవానీ మాతగా అలంకరిస్తాము కానీ ఈ సారి 10 రోజులు నవరాత్రులు వచ్చాయి. కాబట్టి అమ్మవారి యొక్క మరియొక్క స్వరూపమైన భువనేశ్వరీ సకల భువనములకు అధిష్టాత్రి ఆ భువనేశ్వరీ కాబట్టి ఈ రోజు భువనేశ్వరిగా అమ్మవారిని అలంకరించి పూతారాధనలు జరుపడం జరిగినది. ఈ భువనేశ్వరీ మాత అనుగ్రహం వలన అమ్మవారిని ఈ భువనేశ్వరీ రూపంలో ఆరాధించడం వలన సకల భువనములను ఆరాధించిన పుణ్యం కలుగుతుంది, సకలైశ్వరాలు మనకు కలుగుతాయి. సర్వప్రపంచ నిర్మాత్రి ఆవిడ. కాబట్టి సమస్తమైన ప్రపంచలో ఈ భువనేశ్వరీ భక్తులకు ఎక్కడా ఏ లోటు లేకుండా చేస్తుంది. ఈ రోజు అమ్మవారికి గంధోత్సవం నిర్వహించారు. "గంధవతీ పృథివీ" అని పృథ్వీ తత్వం గంధానికి ఈ గంధోత్సవాన్ని అమ్మవారికి మనం జరుపడం వలన అమ్మవారి భక్తులకు భూములు, వ్యవసాయక భూములు, గృహాలు, సమస్తమైనభూ సంబంధమైన ఆస్తిపాస్తులు సమకూరుతాయి. భూసంబంధిత చికాకులు తొలగిపోతాయి. సాయంకాలం సాలభంజిక సేవ నిర్వహించారు. అమ్మవారు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి 18 మెట్లపై ఒక్కొక్క శక్తి అమ్మవారిని ప్రశ్నిస్తుంటే వాటికి అమ్మవారు సమాధానం చెప్తూ ఒకొక్క మెట్టు అధిరోహిస్తూ సమస్త బ్రహ్మండాన్ని అధిరోహించింది. ఆ బ్రహ్మండాన్ని అధిరోహించిన ఆ జగన్మాతను దర్శించడం వల్ల సకలైశ్వర్య సంపత్తి, సకల రోగ నివృత్తి రాజద్వారమునందు, రాజ కార్యములందు విజయప్రాప్తి కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా శ్రీ దొంతుల ప్రభాకర్ రెడ్డి- అనిత దంపతులు, శ్రీ నామిరెడ్డి విక్రమ్ రెడ్డి- చైతన్య దంపతులు మరియు శ్రీ కసిరెడ్డి సోమిరెడ్డి- కళావతి దంపతులు, మహేశ్వర్ రెడ్డి-గీతా దంపతులు వ్యవహరించారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తులకు ఎంతగానో అలరించాయి. భద్రకాళీ సేవాసమితివారు భక్తులకు జరిపిన అన్నదానం ప్రశంసాపాత్రమైంది. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర ఉపముఖ్యమంతి సతీమణి శ్రీమతి నందిని భట్టి విక్రమార్క తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన శ్రీమతి నందిని భట్టి విక్రమార్క గారికి ధర్మకర్త శ్రీ జారతి వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామల సునీత కార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్, శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**- బీసీ రిజర్వేషన్ల పెంపు బీసీల పోరాట విజయం**

**- బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం హర్షణీయం**

**- బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవాలని చూసేవారి భరతం పడతాం**

**- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



హన్మకొండ,సెప్టెంబర్ 27 (ఆకాంక్ష న్యూస్):హన్మ కొండ ఇంద్రనగర్ కాలనీ జంక్షన్ లో బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా నాయకులు తెల్ల సుగుణ - కిషోర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగా వచ్చిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం ఎంతో హర్షనియమని, ఇది బీసీల పోరాట విజయంగా తాము భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కులగనన చేసి అసెంబ్లీలో చట్టం చేసిన తర్వాత బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారికి, పిసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి అలాగే రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచాలని గత 22 నెలలుగా బీసీ సమాజం పోరాడుతున్నదని, బీసీల పోరాటం మూలంగానే గత 20 నెలలకు ముందే స్థానిక సంస్థలు ఎన్నికలు జరపాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆకాంక్షలను గౌరవించి నేటి వరకు ఎన్నికలు నిర్వహించలేదని ఇక ఇప్పుడు అనివార్య పరిస్థితుల్లో రాష్ట్ర హైకోర్టు తీర్పు దరిమిలా బీసీ రిజర్వేషన్లు పెంచి స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ముందుకు వెళ్లడం స్వాగతించాల్సిన పరిణామన్నారు.బీసీ రిజర్వేషన్లను కోర్టుల ద్వారా అడ్డుకోవాలని దయచేసి ఎవరు ప్రయత్నించవద్దని, బీసీ రిజర్వేషన్ల పెంపుకు అసెంబ్లీలో అన్ని పార్టీలు సహకరించిన విధంగానే ఇప్పుడు కూడా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు బీసీలకు న్యాయబద్ధంగా జనాభా తమాషా ప్రకారం 60 శాతం రిజర్వేషన్లు దక్కల్సి ఉన్న 18 శాతం రిజర్వేషన్లు బీసీలు కోల్పోతూ 42 శాతానికి పరిమితమైన విషయాన్ని రిజర్వేషన్ వ్యతిరేకులు గుర్తించుకోవాలని ఆయన కోరారు. బీసీల జనాభా దామాషా కంటే ఒక శాతం ఎక్కువ ఉన్నా ఎవరైనా అడ్డుకోవచ్చని బీసీ జనాభా కు తక్కువగా రిజర్వేషన్లు అమలు జరుగుతుంటే అడ్డుకోవాలని చూడడం వారి బీసీ వ్యతిరేక భావానికి నిదర్శనమన్నారు బీసీ రిజర్వేషన్లను ఎవరు అడ్డుకున్న బీసీ సమాజం ఎట్టి పరిస్థితుల్లో సహించబోదని వారిని రాజకీయంగా భూస్థాపితం చేసి వారిని భరతం పట్టి వరకు ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని వడ్లకోండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, తెలంగాణా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ మహిళా సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మెలా శోభరాణి, బీసీ మహిళా సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మడిశెట్టి అరుంధతి, సౌమ్య, కవిత, బీసీ యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు గొట్టే మహేందర్, రవికిరణ్, దుస్సా నవీన్, మండల సమ్మయ్య ముదురాజ్, చెప్పాలా మణికంఠ, అమిత్ తదితరులు పాల్గొన్నారు

# రఘునాథపల్లి జెడ్పిటిసి బరిలో పేర్ని ఉషా రవి



జనగాం, రఘునాథపల్లి (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 27 : స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారైన వేల రఘునాథపల్లి మండల జెడ్పిటిసి రిజర్వేషన్ బీసీ మహిళకు కేటాయించడం జరిగింది. రాజకీయ కోణంలో చూస్తే గొల్ల కురుమల సామాజిక వర్గానికి చెందిన రఘునాథపల్లి మాజీ ఎంపిటిసి ఫెర్నే ఉషా రవి బరిలో ఉన్నట్టు తెలుస్తుంది. గతంలో రఘునాథ పల్లి ఎంపిటిసిగా,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలుగా, సింగపురం ఇందిరకు, కడియం శ్రీహరికి, కడియం కావ్యకు అత్యంత సన్నిహితురాలుగా, డిగ్రీ పూర్తి చేసి ఉండడం, వాక్చాతుర్యం, స్థానిక మహిళా నాయకురాలు కావడం ఉష రవికి కలిసి వచ్చే అంశాలు. కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఇస్తే గెలుపొందే అవకాశం.

# ఈవీఎం గోదాములను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, సెప్టెంబర్ 27 : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమా సిక తనిఖీలలో భాగంగా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం టేక్కే మార్కెట్ యార్డ్‌లోని ఈవీ ఎంల ను భద్రపరిచిన గోదాములను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు హాజరయ్యారు. గోదా ముల వద్ద వేసిన సీళ్లను కలెక్టర్ వారి సమక్షంలో పరిశీలించగా, ఈవీఎంల భద్రతా ప్రమాణాలు, రక్షణ చర్యలు సక్రమంగా ఉన్నాయో లేదో ఆమె సమీక్షించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. ఈవీఎంల గోదాముల వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఆరోగ్యం



## సమ్మర్ వచ్చిందని కొబ్బరినీళ్లు తాగుతున్నారా? ఈ విషయం తెలుసుకోకుంటే మరణమే!

మిగతా సీజన్ లతో పోల్చితే సమ్మర్ లోనే ఎక్కువగా కొబ్బరినీళు తాగుతుంటారు. వేసవికాలం మొదలైందంటే చాలు ఇక డైలీ ఒక లీటరు కొబ్బరినీళ్లు తాగేటోళ్లు బోలెడు మంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి, పోషకాలను తిరిగి నింపడానికి నీటితో పాటు ఆరోగ్యకరమైన పానీయాలు తాగడం చాలా ముఖ్యం. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యం, హైడ్రేషన్ కోసం ఒక అద్భుతమైన సహజ పానీయం. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి, అలసట,బద్ధకం పెరుగుతాయి. చాలా మంది హీట్ స్ట్రోక్ తో కూడా బాధపడుతుంటారు. కొబ్బరి నీళ్లు శరీరాన్ని డిహైడ్రేట్ కాకుండా కాపాడుతాయి. అంతేకాకుండా వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి.

రెండు రకాలు కొబ్బరికాయలు 2 రకాలుగా ఉంటాయి. ఒకటి చిన్న కొబ్బరికాయలు,రెండోది పెద్ద కొబ్బరికాయలు. చిన్న కొబ్బరికాయల్లో ఎక్కువ నీరు ఉంటుంది, అయితే పెద్ద కొబ్బరికాయల్లో ఎక్కువ కొబ్బరి గుజ్జు ఉంటుంది. వీటిలో కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి అత్యంత ప్రయోజనకరమైనవి. కొబ్బరి నీళ్లలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, సోడియం, ఫాస్ఫరస్, ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా ఉంటాయి. అంతేకాదు కొబ్బరి నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి- 2, విటమిన్ బి 3 కూడా ఉంటాయి.

కొందరికి మాత్రమే వాస్తవానికి కొబ్బరి నీళ్లు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన నేచురల్ డ్రింక్ అయినప్పటికీ ఇది అందరికీ సరైనది కాదని నిపుణులు తెలిపారు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవాళ్లు కొబ్బరి నీరు ఎక్కువగా తాగితే సమస్యలు ఎదుర్కోవడం గ్యారెంటీ అని చెబుతున్నారు. మూత్రపిండాల సమస్యలు, లో బీపీ, షుగర్, కొబ్బరి అలెర్జీలు ఉన్నవారు కోకోనట్ వాటర్ జోలికి పోకపోవడమే మంచిదంటున్నారు. వీళ్లు కోకోనట్ వాటర్ తాగకపోవడమే మంచిది -డయాబెటిస్ పేషెంట్లు కొబ్బరినీళ్లు ఎక్కువగా తాగకూడదు. కొబ్బరి నీళ్లలో సహజంగానే చక్కెర ఉంటుంది. అయితే, ఎక్కువగా తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు మితంగా మాత్రమే తాగాలి. -లో బీపీ లేదా హైపోటెన్షన్ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీళ్లలో రక్తపోటును తగ్గించే గుణాలు ఉన్నాయి. లో బీపీ ఉన్నవారు లేదా హై బీపీ మెడిసిన్స్ వాడుతున్నవాళ్లు కొబ్బరినీళ్లు తాగితే తలనొప్పి, తిమ్మిరి, అలసట వంటి సమస్యలను ఎదుర్కొంటారు.-మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదు. కొబ్బరి నీళ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు శరీరంలో పొటాషియం నిల్వలను తగ్గించలేకపోతే అది హైపర్‌కలేమియా సమస్యకు దారితీస్తుంది. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

## మధురై స్పెషల్ పులిహోర..






మనదేశంలోని చాలా టెంపుల్స్ లో ప్రసాదంగా పులిహోర అందిస్తారు. అయితే తమిళనాడు రాష్ట్రంలోని మధురైలోని ఫేమస్ మీనాక్షీసుందరేశ్వర్ ఆలయంలో ప్రసాదంగా ఇచ్చే పులిహోర టేస్ట్ మాత్రం నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. ఇలాంటి పులిహోర ఇదివరకెప్పుడూ తినలేదు అనిపించడం పక్కా. అంత కమ్మగా ఉంటుంది. దీనిని మీ ఇంట్లోనే తయారుచేసుకోవాలంటే ఏమేం పదార్థాలు కావాలి, తయారీ విధానం ఇక్కడ చూడండి.

మధురై స్పెషల్ పులిహోర తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యం-400 గ్రాములు చింతపండు-80 గ్రాములు వేరుశెనగపప్పు-అర కప్పు మెంతులు-1 టీస్పూన్ ధనియాలు- 1 టేబుల్ స్పూన్ నల్ల నువ్వులు- 1 టేబుల్ స్పూన్ మిరియాలు- 1 టేబుల్ స్పూన్ నువ్వుల నూనె ఎండుమిర్చి-7 ఆవాలు-అర టేబుల్ స్పూన్ మినపగుళు - 1 టేబుల్ స్పూన్ పచ్చి శెనగపప్పు-1 టేబుల్ స్పూన్ ఉప్పు-1 టేబుల్ స్పూన్ పసుపు-పావు టీస్పూన్ ఇంగువ-1టీస్పూన్ కరివేపాకు

మధురై స్పెషల్ పులిహోర తయారీ విధానం -ముందుగా రెండు కప్పుల బియ్యం శుభ్రంగా కడిగి కుక్కర్ లో వేసి ఇందులో నాలుగు కప్పుల నీళ్లు పోసి 1 గంటసేపు నానబెట్టండి. -తర్వాత అందులో స్పూన్ ఆయిల్ వేసి మూతపెట్టి మీడియం మంట మీద మూడు విజిల్స్ వచ్చేదాకా ఉడికించుకోండి. -తర్వాత చింతపండుని ఓ బౌల్ లో వేసి అందులో వేడినీళ్లు పోసి అరగంట సేపు నానబెట్టండి. -అరగంట తర్వాత చేతిలో గుజ్జు అంతా పిండుకొని ఓ జాలిపెట్టి వడకట్టుకోవాలి. చింతపండు గుజ్జు మరీ పలుచగా ఉండకూడదు,మరీ చిక్కగా ఉండకూడదు. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో నూనె లేకుండానే పల్లీలు వేయించి పక్కనపెట్టుకోండి. పూర్తిగా చల్లారిన తర్వాత పొట్టు తీసేసి ఉంచండి. -ఇప్పుడు అదేపాన్ లో 1 టీస్పూన్ మెంతులు వేసి సగం వరకు వేగిన తర్వాత ఇందులోనే మిరియాలు, ధనియాలు, నల్ల నువ్వులు వేసి వేయించి ఓ గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోవాలి.

-ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 6 టేబుల్ స్పూన్ల నువ్వుల నూనె వేడిచేసి అందులో ఎండుమిర్చి వేయించి పక్కనపెట్టుకోండి. ఇప్పుడు అదే నూనెలో మినపగుళ్లు, ఆవాలు, పచ్చిశెనగపప్పు వేసి వేయించి అందులో రెండు ఎండుమిర్చిలను తుంపి ముక్కలు, రెండు రెబ్బల కరివేపాకు వేసి స్టవ్ ఆఫ్ చేసేయండి. ఈ మొత్తాన్ని ఆయిల్ తో సహా తీసి ఓ బౌల్ లో వేసి పెట్టుకోండి. -ఇప్పుడు అదే పాన్ లో పక్కన ఉంచుకున్న చింతపండు గుజ్జు మొత్తం పోసేయండి. ఇందులో ఉప్పు,పసుపు, 2 టేబుల్ స్పూన్ల ఆయిల్ వేసి మధ్య మధ్యలో కలుపుకుంటూ అది కొంచెం చిక్కబడేంత వరకు మీడియం మంట మీద ఉడికించుకోవాలి. -ఇప్పుడు మిక్సీ గిన్నెలో వేయించిన ఎండుమిర్చి వేసి కొంచెం బరకగా గ్రైండ్ చేసి ఈ పొడిని ఓ గిన్నెలోకి తీసుకొని పక్కన ఉంచుకోండి. -తర్వాత మిక్సీగిన్నెలో వేయించిన ధనియాలు, మెంతులు, నువ్వులు, మిరియాలను వేసి వాటిని మెత్తగా గ్రైండ్ చేసి గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. -తర్వాత ఉడికించిన అన్నాన్ని పులిహోర కలిపే పళ్లెంలో వేసి అందులోనే రెండు రెమ్మల కరివేపాకు, వేయించి పొట్టు తీసిన పల్లీలు వేసి బాగా కలిసేలా కలుపి కొంచెం చల్లారనివ్వాలి. -తర్వాత చింతపండు గుజ్జు ఉడికిన తర్వాత అందులో గ్రైండ్ చేసి గిన్నెల్లో ఉంచిన పొడులు, ఇంగువ కూడా వేసి కలపాలి. తర్వాత ఇందులో ముందుగా గిన్నెలో రెడీ చేసి ఉంచి పోపును కూడా చింతపండు గుజ్జులో వేసి కలిపి ఆయిల్ సపరేట్ అయ్యి పైకి తేలేంతవరకు ఉడికించుకోవాలి. -తర్వాత దీన్ని అన్నంలో వేసి కలపడమే. అంతే మధురై స్పెషల్ పులిహోర రెడీ.

## మన పూర్వీకులు తిన్న ఆరోగ్యకరమైన స్వీట్ ఇదే అందుకే అంత ఎనర్జీ,ఎలా చేసుకోవాలంటే



ఇప్పుడంటే వందల రకాల స్వీట్లు అందుబాటులో ఉన్నాయి కానీ పూర్వకాలంలో కొన్ని రకాల స్వీట్లు మాత్రమే తరుచుగా తింటుండేవాళ్లు. అది కూడా ఆరోగ్యకరమైన స్వీట్లు తినేవాళ్లు కాబట్టే వాళ్లకి రోగాలు కూడా తక్కువ ఉండేవి. కొండలు అయినా పిండి చేసేటంతటి బలం ఉండేది. అలాంటి ఆరోగ్యకరమైన పాతకాలం నాటి సంప్రదాయ స్వీట్ లలో తిమ్మనం ఒకటి. ఇది తింటుంటే ఎంత తిన్నాం అని కూడా ఆలోచించరు. నోట్లో ఐస్ క్రీమ్ లా కరిగిపోయే పాలకాలంనాటి ఆరోగ్యకరమైన తిమ్మనం స్వీట్ ని ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

తిమ్మనం తయారీకి కావాల్సిన పదార్థాలు -బియ్యం -పచ్చి కొబ్బరి -బెల్లం -యాలకల పొడి -జీడిపప్పు -బాదంపపప్పు -పాలు -నెయ్యి -ఎండుద్రాక్ష

తిమ్మనం తయారీ విధానం -అరకప్పు అన్నం వండుకునే బియ్యాన్ని కడిగి గంట సేపు నానబెట్టండి.తర్వాత మిక్సీ గిన్నెలో గంటసేపు నానిన బియ్యం, 1 కప్పు పచ్చి కొబ్బరి ముక్కలు, అక కప్పు నీళ్లు పోసి మరీ మెత్తగా కాకుండా, మరీ రవ్వలా కాకుండా గ్రైండ్ చేసుకోవాలి. -తర్వాత స్టవ్ మీద కడాయి పెట్టి రెండున్నర కప్పుల పాలను మరిగించాలి.-పాలు మరగడం మొదలైన తర్వాత అందులో గ్రైండ్ చేసుకున్న బియ్యం పేస్ట్ వేసి మంటనులో ఫ్లేమ్ లో ఉంచి 10 నిమిషాల పాటు కలుపుతూ ఉడికించాలి. -బాగా ఉడికి దగ్గరపడి క్రీమ్‌లా అయిన తర్వాత దించేసి పక్కనపెట్టుకోండి -ఇప్పుడు స్టవ్ మీద ఓ గిన్నె పెట్టి అందులో అరకప్పు బెల్లం,అరకప్పు నీళ్లు పోసి బెల్లం కరిగిన తర్వాత అరస్పూన్ యాలకలపొడివేసి కలిపి స్టవ్ ఆఫ్ చేసేయాలి.-ముందుగా ఉడికించి పక్కనపెట్టుకున్న పాలు బియ్యం మిశ్రమం గోరువెచ్చగా ఉన్నప్పుడు ఈబెల్లం పాకంఅందులో పోసి కలపండి. ఇందులోనే నెయ్యిలో వేయించిన జీడిపప్పు,ఎండుద్రాక్ష,బాదం పలుకులు వేసి కలపండి.అంతే టేస్టీ,హెల్తీ తిమ్మనం రెడీ.

## కశ్మీర్ స్పెషల్ రెసిపి.. తినాలంటే అదృష్టం ఉండాలి



పులావ్ లలో అనేక రకాలు ఉంటాయి. అందులో ఒకటి కశ్మీరీ పులావ్. కశ్మీర్ లో ఏ దిక్కుకు వెళ్లినా దొరికుతుంది ఈ పులావ్. కశ్మీరీ పులావ్ రుచికరమైన, పోషకమైన ఆహారం కూడా. కశ్మీరీ పులావ్ లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు,మినరల్స్ కలిగి ఉండి ఆరోగ్యానికి మంచి ప్రయోజనానాను అందిస్తుంది. మన దగ్గర కూడా కొన్ని ప్రత్యేకంగా రెస్టారెంట్లలో లభిస్తుంటది. ప్రత్యేక సందర్భాలలో, వేడుకలలో వడ్డించడానికి ఇది ఫర్ఫెక్ట్ గా ఉంటుంది. మీ ఇంట్లోనే చాలా ఈజీగా ఈ టేస్టీ కశ్మీరీ వెజ్ పులావ్ ని ఎలా తయారు చేసుకోవాలో ఇక్కడ చూడండి.

కశ్మీరీ పులావ్ తయారీకి కావలసిన పదార్థాలు -1 కప్పు బాస్మతి బియ్యం -1/2 కప్పు డ్రై ఫ్రూట్స్ (కిస్మిస్, బాదం, జీడిపప్పు) -1/4 కప్పు నట్స్ (పిస్తా, వాల్ నట్స్) -1/4 కప్పు నెయ్యి -1 ఉల్లిపాయ -2 యాలకులు -2 లవంగాలు -1 దాల్చిన చెక్క ముక్క -1/2 టీస్పూన్ కుంకుమ పువ్వు -ఉప్పు.కశ్మీరీ పులావ్ తయారీ విధానం -ముందుగా బాస్మతి బియ్యాన్ని 30 నిమిషాలు నానబెట్టండి. -తర్వాత ఒక గిన్నెలో డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి నీళ్లలో నానబెట్టండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి నెయ్యి పోసి వేడి చెయ్యండి. వేడయ్యాక ఉల్లిపాయ చీలికలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించండి. -తర్వాత అందులో యాలకులు, లవంగాలు, దాల్చిన చెక్క ముక్క వేసి వేయించండి. -తర్వాత ఇందులోనే నానబెట్టిన బియ్యం వేసి కొన్ని నిమిషాలు వేయించండి. నీరు, ఉప్పు వేసి బాగా కలపండి. -పాన్ మూత పెట్టి మీడియం మంట మీద బియ్యం ఉడికే వరకు ఉడికించండి. -నీరు ఇంకిపోయిన తర్వాత నానబెట్టిన డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి కలపండి. -తర్వాత కుంకుమ పువ్వు వేసి కలపండి. అంతే కశ్మీరీ పులావ్ రెడీ. కశ్మీరీ పులావ్‌ను పెరుగు లేదా రైతాతో తింటే అద్భుతంగా ఉంటుంది -కశ్మీరీ పులావ్ ను మరింత రుచికరంగా చేయడానికి మీరు పన్నీర్ లేదా కూరగాయలు కూడా వేయవచ్చు.

## పొలిటికల్ పవర్ సినిమా న్యూస్



# ముద్దుగుమ్మకు మరో లైఫ్ అండ్ డెత్ మ్యాటర్..!



సినిమా ఇండస్ట్రీలో హీరోలకు, హీరోయిన్స్‌కి ప్రతి సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ప్రతి సినిమా విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి, లేదంటే ఫ్లాప్ వచ్చి కెరీర్ మొత్తం నాశనం అయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే కెరీర్ ఆరంభంలో నటీనటుల ఎంపిక సరిగ్గా లేకుంటే మొత్తం కెరీర్ ఎఫెక్ట్ కావడం మనం చూస్తూ ఉన్నాం. కెరీర్ ఆరంభంలో రెండు మూడు వరుస హిట్స్ పడితే స్టార్‌డం దక్కించుకోవడం జరుగుతుంది. అదే కెరీర్ ఆరంభంలో ఫ్లాప్స్ పడితే కెరీర్‌లో ముందుకు సాగడమే కష్టం అవుతుంది. అందుకే బాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ హీరోయిన్స్ కెరీర్ పరంగా నిలదొక్కుకోవాలంటే మినిమం హిట్స్ పడాల్సిందే. కానీ జాన్వీ కపూర్ లక్కీగా పెద్ద హిట్స్ పడకున్నా తన అందంతో పాటు, తన బ్యాక్ గ్రౌండ్ కారణంగా ఇండస్ట్రీలో నెగ్గుకు వస్తున్న విషయం తెల్సిందే. శ్రీదేవి నటవారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్‌కి మంచి ఆరంభం లభించింది. అయితే కమర్షియల్‌గా బిగ్ సక్సెస్‌లను దక్కించుకోవడంలో జాన్వీ కపూర్ విఫలం అయింది. అయినా కూడా సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు గుర్తింపు దక్కించుకుంటూ వచ్చింది. జాన్వీ కపూర్ అందంతో ఆకట్టుకోవడంతో సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య వచ్చిన పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. ఆమె కూడా పరమ్ సుందరి విషయంలో చాలా ఆసక్తిని పెంచుకుంది. కానీ నిరాశనే మిగిల్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఈమె వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారికి తులసి కుమారి' సినిమాతో రాబోతున్న విషయం తెల్సిందే. ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 2న విడుదల కాబోతున్న ఈ సినిమాతో జాన్వీ కపూర్ హిట్ కొట్టే అవకాశాలు ఉన్నాయని నమ్మకంగా ఉన్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన రొమాన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది. ఇప్పటికే ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ వచ్చింది. ధర్మ నేపథ్యంలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ సినిమాలో విభిన్నమైన ప్రేమ కథలు ఉండబోతున్నాయట. బ్రేకప్ లవ్ స్టోరీలతో పాటు, కొత్త ప్రేమలు ఎలా పుడుతాయి, ఆ సమయంలో భావోద్వేగాలు ఎలా ఉంటాయి అనేది సరదాగా చూపించే ప్రయత్నాన్ని దర్శకుడు చేశాడని మేకర్స్ చెబుతున్నారు.

# రాణి ముఖర్జీ ఆ గొలుసు వెనుక స్టోరీ




'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన రాణి ముఖర్జీకి ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ దక్కిన విషయం తెల్సిందే. జాతీయ అవార్డ్‌ను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న రాణి ముఖర్జీ వార్తల్లో నిలిచింది. ఇటీవల ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాణి ముఖర్జీ పాల్గొన్నారు. ఆ సమయంలో ఆమె ధరించిన చీరతో పాటు, ఆమె మెడలో ధరించిన గొలుసు కూడా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మెడలో ధరించిన గొలుసుపై అదిరా అనే పేరు ఉండటం అందరి దృష్టిని ఆకర్షించింది. చాలా మంది ఆ సమయంలో దాన్ని ఒక డిజైన్‌గానే భావించారు. సోషల్ మీడియాలో గొలుసుపై అదిరా అక్షరాలను చూసి అంతా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో కొన్ని రోజుల్లోనే ఆ గొలుసు గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. దాంతో రాణి ముఖర్జీ స్పందించింది. ప్రతి నటికి నటుడికి జాతీయ అవార్డ్ అనేది లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ లాంటిది. నాకు జాతీయ అవార్డ్ వచ్చిన సమయంలో చాలా మంది నేను అవార్డ్‌ను అందుకోవడం చూడాలి అనుకున్నారు. ముఖ్యంగా నా కూతురు అదిరా నేను జాతీయ అవార్డ్‌ను అందుకోవడంను చూడాలని అనుకుంది. కానీ ఆమె వయసు 14 ఏళ్ల వయసు లోపు ఉండటం వల్ల అక్కడకు రాలేక పోయింది. అవార్డ్ కార్యక్రమంకు 14 ఏళ్లు పూర్తి అయిన వారికి మాత్రమే అవకాశం ఇచ్చారు. అందుకే అదిరా కి అక్కడకు వచ్చే అవకాశం దక్కలేదు. అందుకే అదిరా నేను అవార్డ్ అందుకోవడం చూడలేదు. తను కార్యక్రమంకు రాకపోవడం నాకు చాలా బాధను కలిగించింది. అందుకే తను రాకున్నా తన గుర్తుగా ఏమైనా నా వెంట ఉంటే బాగుంటుంది అనుకున్నాను. అందుకే అదిరా పేరు ఉన్న గొలుసు ధరించాను అంటూ తాజా ఇంటర్వ్యూలో రాణి ముఖర్జీ చెప్పింది. అదిరా పేరుతో ఉన్న గొలుసు ధరించడం వల్ల కార్యక్రమానికి నా కూతురు వచ్చినట్లుగా అనిపించింది, చాలా మంది రాణి ముఖర్జీ తన వెంట కూతురును కూడా తీసుకు వెళ్లింది అంటూ సోషల్ మీడియాలో నా గొలుసు గురించి మాట్లాడుకోవడం నేను చూశాను. అవార్డ్ వేడుకలో నేను నా కూతురుతో ఉన్నట్లుగానే అనిపించింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయం గురించి, నా కూతురు గురించి ప్రముఖంగా మాట్లాడుకోవడం వల్ల అదిరా కూడా నాతో పాటు అవార్డ్ వేడుకకి వచ్చినట్లు అనిపించింది అంటూ రాణి ముఖర్జీ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. రాణి ముఖర్జీ తన కూతురుపై ఉన్న ప్రేమను ఇలా చూపించింది. ఆ మధ్య రాణి ముఖర్జీ తన కూతురు ఇండస్ట్రీలో అడుగు పెట్టే అవకాశం ఉంది అంటూ చెప్పుకొచ్చింది అంటూ వార్తలు వచ్చాయి. కానీ తాజా ఇంటర్వ్యూలో మాత్రం అదిరా ఇండస్ట్రీ ఎంట్రీ గురించి స్పందించలేదు. 2023లో విడుదలైన మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే సినిమాలో రాణి ముఖర్జీ పాత్ర అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ లీగల్ డ్రామాకి ఆషిమా చిబ్బర్ దర్శకత్వం వహించారు. రాణి ముఖర్జీ, అనిర్బన్ భట్టాచార్య, నీనా గుప్తా, జిమ్ సర్భ్ లు నటించారు. ఈ సినిమా అనురూప్ భట్టాచార్య, సాగరికా చక్రవర్తి అనే భారతీయ వలస దంపతుల నిజ జీవిత కథ నుండి ప్రేరణ పొందింది. ఈ సినిమాకు థియేట్రికల్ రిలీజ్ సమయంలో పాజిటివ్ రివ్యూలు వచ్చినప్పటికీ కమర్షియల్‌గా భారీ వసూళ్లు నమోదు కాలేదు. అయినా కూడా రాణి ముఖర్జీ కి మంచి ప్రశంసలు దక్కాయి. 2025 భారత ప్రభుత్వం ప్రకటించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డ్‌ల్లో రాణి ముఖర్జీకి ఉత్తమ నటిగా అవార్డ్ దక్కింది. సినిమా కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా కూడా జాతీయ అవార్డ్ దక్కడంతో రాణి ముఖర్జీ సంతోషం వ్యక్తం చేసింది.

# లోక 2.. ఒక్కరు కాదు బాబోయ్ ఇద్దరు..!




మలయాళంలో వచ్చిన సూపర్ హీరో ఫిమేల్ సెంట్రిక్ సినిమా లోక చాప్టర్ 1 చంద్ర. ఈ సినిమాతో కళ్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్ లో నటించి మెప్పించింది. సూపర్ హీరో మూవీ అది కూడా ఉమెన్ సెంట్రిక్ గా రావడం ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. ఐతే లోక చాప్టర్ 1 చూశాక ఈ సినిమా ఫ్రాంచైజీలు కొనసాగుతాయని హింట్ ఇచ్చారు. లోక చాప్టర్ 2 కి సంబందించిన అఫీషియల్ అప్డేట్ వచ్చింది. లోక 1 లో క్యామియో రోల్స్ చేసిన దుల్కర్ సల్మాన్, టోవినో థామస్ లు లోక 2లో నటిస్తున్నారు. లోక 2 టోవినో మాత్రమే లీడ్ రోల్ లో కనిపిస్తారని ఈమధ్య వార్తలు వచ్చాయి. కానీ వెన్ లెజెండ్స్ చిల్ మైఖెల్ అండ్ చార్లీ అంటూ ఒక పోస్టర్ వదిలారు. ఆ పోస్టర్ అటు దుల్కర్, ఇటు టోవినో ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. లోక 2 సినిమా కూడా క్రేజీగా ఉండబోతుందని అర్థమవుతుంది. డామెరిక్ అరుణ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న లోక 2 సినిమా కూడా సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్ తో ఉండబోతుంది. ఐతే లోక 1 ఐతే ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి సెన్సేషన్స్ క్రియేట్ చేసింది. కానీ లోక 2 పై భారీ హైప్ ఉంది. లోక సినిమాతో నిర్మాతగా కూడా తన కెపాసిటీ ప్రూవ్ చేసుకున్నాడు దుల్కర్ సల్మాన్. ఎందుకంటే ఫిమేల్ సెంట్రిక్ సినిమాకు 30 కోట్లు బడ్జెట్ అంటే మలయాళంలో చాలా పెద్ద రిస్కే. కానీ దుల్కర్ ఆ రిస్క్ తీసుకుని అందుకు తగిన రేంజ్ లో సక్సెస్ అందుకున్నాడు. ఇక నెక్ట్స్ లోక 2ని కూడా నెక్ట్స్ లెవెల్ ప్లానింగ్ తో వెళ్తున్నారని తెలుస్తుంది. లోక చాప్టర్ 2 సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందట. లోక 1 లో ఎలా అయితే స్పెషల్ క్యామియోస్ ఉన్నాయో పార్ట్ 2 లో ఎవరు ఊహించని కాంబినేషన్స్ సెట్ చేస్తారట. దుల్కర్, టోవినో ఉంటేనే ఆడియన్స్ కి స్పెషల్ ఫీస్ట్ అవుతుంది. ఇంకా కొన్ని స్పెషల్ క్యామియోస్ అంటే మాత్రం లోక 2 కూడా లోక 1 కి సరసన నిలిచేలా ఇంకా ఛాన్స్ ఉంటే దానికి మించి హిట్ కొట్టే అవకాశం ఉందని చెప్పొచ్చు. దుల్కర్ సల్మాన్ ఈమధ్య ఏం పట్టినా సరే అది బంగారమే అవుతుంది.

# మళ్లీ చర్చల్లో గేమ్ ఛేంజర్.. ఎందుకంటే..?



శంకర్ తో పనిచేయాలన్న ఒకే ఒక్క ఆలోచనతో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా చేశాడు. శంకర్ సినిమాలు ఒకప్పుడు ఆడియన్స్ ని పిచ్చెక్కిపోయేలా చేశాయి కానీ ఇప్పుడు అలా కాదు. ఈమధ్య ఆయన పూర్తిగా ట్రాక్ తప్పారు. %===% తర్వాత ఆచార్య మిస్ ఫైర్ అయినా గేమ్ ఛేంజర్ అది కూడా శంకర్ డైరెక్షన్ లో భారీ బడ్జెట్ సినిమా కాబట్టి అదిరిపోతుందని అనుకున్నారు. కానీ సినిమా భారీ లాసులను తెచ్చింది. ఐతే గేం ఛేంజర్ సినిమా రామ్ చరణ్ చేయకుండా ఉండాల్సిందని మెగా ఫ్యాన్స్ అంటుంటారు. అంతేకాదు ఆ సినిమా కోసం కొన్ని క్రేజీ కాంబినేషన్స్ ని కూడా వదిలి పెట్టాడన్న టాక్ నడుస్తుంది. మొన్న కింగ్ డమ్ సినిమా టైం లో గౌతం తో చరణ్ సినిమా ఎందుకు కాదన్నాడు అంటూ డిస్కషన్ నడిచింది. శంకర్ తో సినిమా కోసం గౌతం సినిమా పక్కన పెట్టాడు చరణ్. ఇప్పుడు అదే శంకర్ గేమ్ ఛేంజర్ కోసం సుజిత్ ని కూడా లైట్ తీసుకున్నాడని తెలుస్తుంది. సుజిత్ సాహో సినిమా తర్వాత బాలీవుడ్ లో ఒక ఆఫర్ వస్తే ఆ పనుల్లో ఉన్నాడట. ఐతే ఆ టైం లోనే టాలీవుడ్ నుంచి మెగా ఆఫర్ రాగానే దాన్ని పక్కన పెట్టి మరీ ఈ ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాడట.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com